Equip & Grow
పిల్లలే ప్రముఖులు

# ప్రశ్నలు మరియు సమాధానాలు

ఆదివారం పాఠశాల
CBI
పిల్లల బైబిల్ దర్యాప్తు

**సీబీఐ: ఆధునిక స్థాయి విద్యార్థి పుస్తకాల (అడ్వాన్స్ డ్ లెవల్ అనాలిసిస్ స్టూడెంట్ బుక్స్)**

ఉపయోగం కోసం ఆధునిక స్థాయి విశ్లేషణ పుస్తకం (అడ్వాన్స్ డ్ లెవల్ అనాలిసిస్ బుక్ లెట్).

## వ పాఠం 1

**1. తరువాత ఏమి జరుగుతుందో మీకు తెలిస్తే అది మీరు చేయబోయేదాన్ని ఎలా మారుస్తుంది?లాటరీ టికెట్లు కొనటం, స్టైలిష్ బట్టల కొనుగోలు లేదా విపత్తులను తప్పించటం గురించి కొద్ది నిమిషాలు మాట్లాడండి.**
తరువాత దేవుడు ఊహాజనిత మార్గాల్లో ఎలా పని చేస్తాడు అన్న ఆలోచనని పరిచయం చేయండి మరియు గతంలో అతను పనిచేసిన దాన్ని బట్టి తరువాత ఏమి చెయ్యాలి అనుకుంటున్నాడు అని మనము ఎలా తెలుసుకోగలమో చెప్పండి. విశ్వాసానికి ఒక మార్గం దేవుడు తరువాత ఏమి చేస్తాడో తెలుసుకొని అందులో పాల్గొనటం. “సింహం పంజా మరియు ఎలుగుబంటి పంజా నుంచి నన్ను విడిపించిన భగవంతుడు ఈ ఫిలిష్తీయుని చేతి నుండి కూడా నన్ను విడిపిస్తాడు.” 1 శామ్ 17:37

**2. గోలియత్ ను చంపే ముందు డేవిడ్ అతన్ని ఎగతాళి చేసాడు, గోలియత్ ను ఎగతాళి చెయ్యటం డేవిడ్ కు ఎందుకు సరైనది? ఎవరినో వెక్కిరించటం మీకు సరి ఐనది ఎందుకు అవుతుంది?**
ఇది కొంచెం గమ్మత్తైన ప్రశ్న. గోలియత్ ను డేవిడ్ వెక్కిరించటం ఆమోదయోగ్యం కాకపోవచ్చు కానీ అది కథలో భాగము. అది అతని విశ్వాసాన్ని ప్రదర్శించింది.

**3. అతని సోదరులను సేవిస్తున్నందుకు డేవిడ్ కి ఆ దిగ్గజాన్ని చంపే అవకాశం వచ్చింది. ఒకరికొకరు నాయకత్వం వహించటం మరియు సేవ చేయటం ఎలా ఉంటాయి?**
నాయకత్వం మరియు సేవ ఒకదానికొకటి చాలా భిన్నం ఐనప్పటికీ; నాయకత్వాన్ని మరియు సేవను ఒకేలా కనిపించేలా చేసే సేవా నాయకత్వం ఉంది. సేవ చేసేటప్పుడు, నువ్వు అవకాశాలు చూడగలవు; అవకాశాలపై పని చేయగలవు, ఇది నాయకత్వానికి ఒక రూపం.

## వ పాఠం 2

**1. యేసు మరణాన్ని తప్పుగా అర్థం చేసుకొని శిష్యులు దాక్కునారు. దేవుని పలుకులను ఇతరులు ఎలా తప్పుగా అర్థం చేసుకుంటారు అని మీరు అనుకుంటున్నారు? బైబిల్ ను అర్థం చేసుకున్నారా లేదా అని మీకు ఎలా తెలుసు?**
మీ అధికారులని బైబిల్ అర్థం చేసుకోవటంలో సహాయపడమని కోరండి. ఈ బైబిల్ ప్రకరణంపై నా అవగాహన ఇందులోని ఇంకొక ప్రకరణం స్పష్టమైన అర్థంతో సంఘర్షించట్లేదని ధ్రువీకరించుకోండి.

**2. దేవుడు చేసిన దాని గురించి ప్రజలకు చెప్పకూడదన్న ఒత్తిడికి సైనికులు లొంగిపోయారు. ప్రజలకు దేవుని గురించి చెప్పాలని అనుకుంటే మీరు అనుభవించే ఒత్తిళ్ళు ఏమిటి?**
మరీ ఆధ్యాత్మికంగా లేదా మరీ మంచిగా ఉండకూడని స్నేహితులు పెట్టే ఒత్తిడి గురించి పిల్లలను మాట్లాడనివ్వండి, పిల్లలు నిమగ్నమై ఉన్నంత వరకూ మరియు సాధారణ సమాధానాలు పునరావృతం కానంత వరకూ దీనిని కొనసాగనివ్వండి. స్వార్థంగా ఉండటానికి మరియు మనల్ని మనం సంతోష పెట్టటానికి మనకుండే అంతర్గత ఒత్తిడి గురించి మాట్లాడండి. మంచివి, ఆరోగ్యకరమైన పనికి రాని చర్యలు మితంగా, మరీ ఎక్కువ ప్రమాదకరం కానంత వరకూ ఎంచుకోవటం సులభం. కుటుంబ ఒత్తిళ్లను నిర్లక్ష్యం చేయకండి. బంధువులు యేసు గురించి మాట్లాడవద్దని చెప్తారు, లేదా వారి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో పాల్గొనాలని ఒత్తిడి చేస్తారు. ఈ ప్రతి ఒత్తిడిలో ఒక సమతుల్యత ఉంటుంది, చుట్టూ ఉన్న మనుషులను ప్రేమించాలంటే వారితో విభేదించటం మరియు గౌరవించటం అవసరం కావచ్చు, అదే సమయంలో తనకు విశ్వాసపాత్రంగా ఉండమని దేవుడు కోరతాడు.

**3. దేవుడు తన శిష్యులకు సందేశం అందించటానికి ఆ మహిళలతో మాట్లాడాలని ఎంచుకున్నాడు. ఒకవేళ శిష్యులు వారిని వినకపోతే ఏమి జరిగి ఉండేది? దేవుడు ఇతర ప్రజలకు ఇచ్చే సందేశాన్ని మనము చేజార్చుకోకూడదని ఎలా ధృవీకరించుకుంటాము?**
వివాదాస్పద సంభాషణను ప్రారంభించేందుకు చర్చి లో మహిళల అంశంపై పిల్లలను మాట్లాడనివ్వండి. చర్చిలో మహిళల స్థానం నుంచి కొంచెంసేపు మాట్లాడనివ్వండి. తరువాత ఎఫెసీయులు 4 మరియు కొరింతియన్లు 12 గురించి చెప్పండి, ఇందులో దేవుడు స్పష్టంగా తాను వేరువేరు మనుషులకు వేరువేరు బహుమతులు ఇచ్చానని పేర్కొన్నాడు మరియు మనము ఎవరినైనా వినటం ఆపేస్తే దేవుడు వారి ద్వారా మనకు చెప్పాలనుకున్నది వినే అవకాశాన్ని పోగొట్టుకుంటాము

# వ పాఠం 3

**1. ల్యూక్ 11:30 జోనా ను యేసును పోల్చమని మాకు చెప్పాడు, జోనా మరియు యేసుల కథల మధ్య మీరు ఎన్ని సారూప్యతలు కనుగొన్నారు?**

ఈ అభ్యాసం విద్యార్థులు వారి సొంత ఆలోచనలతో వస్తే అద్భుతంగా పని చేస్తుంది. జోనా గురించి చదవించటానికి ప్రయత్నించండి మరియు స్వల్పంగానైనా లంకె ఉన్న సమాధానాలు అంగీకరించండి. క్రింది జాబితాలో కొన్ని ఆమోదయోగ్యమైన సారూప్యతలు ఉన్నాయి.

·మూడు రోజులు సమాధి/చేప లో
·దేవుని సందేశం తేవటం
·దీర్ఘ ప్రయాణం/నడక
·తుఫాను సమయంలో పడవ అడుగున నిద్రించటం
·తుఫాను తగ్గించటం
·పశ్చాత్తాపాన్ని బోధించటం
·ఒక అమాయకుని చావునుంచి తమ చేతులు కడిగేసుకోవటానికి ప్రయత్నిస్తున్న అసలు హంతకులు
·దేవుని దృష్టి నుంచి బహిష్కరించబడటం
·నగరం బైట ద్రాక్ష / చెట్టు వాడిపోవటం

**2. సూచనలను విస్మరించటం మరియు వాటిని అతిక్రమించటం మధ్య తేడా ఏమిటి?**

ఒక వైపు, రెండూ సమానమే ఎందుకంటే అవి రెండూ ఒకే ఫలితాన్ని ఇస్తాయి. ఏదైనా, నేను చెయ్యమన్నది చెయ్యలేదు. కానీ బైబిల్ వలన తెలిసింది ఏమిటంటే దేవుడు మన హృదయాలు మరియు ప్రయత్నాల గురించి శ్రద్ధ వహిస్తాడు. కానీ, కొన్నిసార్లు మన ప్రవర్తనకి మనము సాకులు చెప్తాము, మన చర్యలకు మనలను బాధ్యులను చేయకూడదు అని చెప్తాము ఎందుకంటే మనము అది చెయ్యాలని చెయ్యలేదు. మీ విద్యార్థులను ఈ అంశం గురించి మరింత ఎక్కువగా చర్చించమని ప్రోత్సహించండి

**3. క్షమించలేనంత చెడ్డవైన విషయాలు ఏవి?**

మీ విద్యార్థులతో వివిధ చెడ్డ విషయాల గురించి చర్చించండి ఉదాహరణకు సీరియల్ హంతకులు, అల్లరి మూక, మరియు ఇతర పాపాలు చేసే వ్యక్తులు కనీసం బాగుపడాలని కూడా ప్రయత్నించని వారు. పిల్లలకు మత్తు మందులు అమ్మే వ్యక్తుల సంగతి ఏమిటి? ( నీనెవె ప్రజలను క్షమించటం జోనా కు ఇష్టం లేదు, కానీ దేవుడు మన అందరినీ క్షమించే దయతో ఉంటాడు.)

# వ పాఠం 4

**1. పాఠశాలకు కొత్తగా వచ్చిన విద్యార్థికి పొరుగు వాడిలా ఎలా ఉండగలరు? ఒక బిచ్చగానికి? చిరాకు పెడుతున్నచిన్న సోదరుడు/సోదరికి?**

వారికి ఇష్టం లేకపోయినా ఇతరులకు సహాయం చేసే మార్గాల గురించి, లేదా కొత్త పిల్లలకు సహాయం చేస్తూ బహిరంగంగా దొరికిపోతే వాళ్లకు వచ్చే నష్టాల గురించి విద్యార్థులు మాట్లాడారా. చిన్న తోబుట్టువులకు సహాయం చెయ్యాలని అనుకోవటం ఎంత కష్టమో వారిని మాట్లాడనివ్వండి.

**2. ఒక ప్రసిద్ధ వ్యక్తి తనను తాను ఎలా సమర్థించుకున్నాడో ఉదాహరణ ఇవ్వండి. వారు దేవుడిని మరియు పొరుగువారిని ప్రేమించాలని ప్రయత్నిస్తూ అలాంటి పరిస్థితులలో ఎలా ప్రవర్తిస్తారు?**

రాజకీయ నాయకులు, సంగీతకారులు, క్రీడాకారులు మరియు నటులు తరచుగా వారి చెడు ప్రవర్తన వలన వార్తల్లో ఉంటారు. పిల్లలకు ఎక్కువగా తెలిసిన అటువంటి వ్యక్తిని ఎంచుకొని వారు ఏమి చేసారో దాని గురించి మాట్లాడండి. పిల్లలు నిమగ్నమై రెండు వైపులా నుంచీ మాట్లాడటం మొదలుపెడితే సంభాషణను దేవుడి ప్రేమ పొందటానికి వారు ఏమి చెయ్యాలో అనే విషయంపై మళ్ళించండి, కానీ మొదటి సమాధానాన్ని అంగీకరించకండి వారిని నిమగ్నం చేసి ఉంచటానికి ప్రయత్నించండి.

**3.ఎవరైనా ఒక నియమాన్ని దగ్గరగా పాటించాలని ప్రయతిస్తూ ప్రాథమిక చట్టాన్ని లేదా నిబంధనని అతిక్రమించిన ఇటీవలి సంఘటనను వివరించండి.**

పాఠశాలలో నిబంధనలు, పోలీస్ చట్టాల అమలు, చర్చి నిబంధనల గురించి మాట్లాడవచ్చు లేదా అర్థవంతం కాని నిబంధనలు కలిగి ఉన్న ప్రదేశాల గురించి మాట్లాడండి. ఉదాహరణకు పాఠశాలకు ఆలస్యం కాకూడదని పాఠశాల హాల్ లో పరిగెత్తుతూ ఇబ్బందులలో పడటం వంటివి. లేదా ఒక ఎరేజర్ అడుగుతూ మాట్లాడినందుకు ఇబ్బందులలో పడటం లేదా తరగతికి సమయానికి వెళ్ళాలని కంచె దూకుతూ మీ స్వెటర్ చింపుకోవటం కానీ దాని కోసం ఇంటివద్ద ఇబ్బందుల్లో పడటం.

## వ పాఠం 5

**1. దేవుడు మీకిచ్చిన లక్షణాలతో మీరు దేవుడికి ఏమి సేవ చేయగలరు?**
వారు మార్చుకోవాలనుకునే భౌతిక లక్షణాలైన ముక్కు, గడ్డం, కళ్ళు, నోరు మొదలైన వాటి గురించి మాట్లాడనివ్వండి. భౌతిక విలక్షణతల గురించి ఒకరిని ఒకరు ఎగతాళి చేసుకోనివ్వకండి. కొద్దిసేపు తర్వాత సంభాషణని సృజనాత్మకత లేదా తెలివితేటలు, లేదా అంతర్గత శక్తి మరియు కుటుంబంలో జబ్బుల వైపు మళ్ళించండి. ఇవన్నీ దేవుని రూపకల్పనలో కలయికలు. దేవుడు మనకి ఇచ్చినవి నచ్చకపోయినా అంగీకరించాలి. మీకు ఆ చర్మం రంగు లేదా వర్ణం తన ప్రణాళిక సాధించటానికి ఇచ్చి ఉండవచ్చు.

**2. మీరు పాటించవలసి వచ్చిన అత్యంత కష్టమైన సూచన ఏమిటి?**
వ్యక్తిగత విజయం గురించి ప్రతి ఒక్కరినీ మాట్లాడనివ్వండి ఎందుకంటే అందరూ ఏదో ఒక మార్గంలో కట్టుబడి ఉంటారని అర్థం చేసుకోనివ్వండి. స్వోత్కర్ష లేదా గొప్పలు చెప్పుకోవటం మాన్పడానికి ప్రయత్నించండి. ఉదాహరణలు: చీకటిలో కొట్టుకు వెళ్ళటం, బుల్లీ హౌస్ పక్కనుంచి పాఠశాలకు నడచి వెళ్ళటం, లేదా చెడ్డగా ఉన్న హోంవర్క్ ను తిరిగి చేయటం.

**3. అత్తలు, మామలు వంటి కుటుంబ సభ్యులు ఏ మార్గాలలో మీ గురించి శ్రద్ధ తీసుకోవటంలో ఆసక్తి చూపుతారు?**
తాత, అమ్మమ్మలు, అత్తలు, మామలు మరియు దాయాదులు మొదలైనవారి గురించి మాట్లాడనివ్వండి. కుటుంబ సభ్యుల గురించి ప్రతికూల కథలను మాన్పడానికి ప్రయత్నించండి. "వారికి తెలిసిన వారివద్ద ఉద్యోగం పొందడంలో సహాయం చేయడానికి నాకు చిరుతిండి ఇవ్వడం." వంటి వాటి నుంచి వివిధ సమాదానాలను అంగీకరించండి."

## వ పాఠం 6

**1. ఈ రోజు మనము ఎక్కువ స్వస్థతలను ఎందుకు చూడట్లేదు?**
విద్యార్థులు స్వస్థత గురించి మాట్లాడనివ్వండి; మీ నగరంలో లేదా మీ చర్చిలో దేవుడు ఏమి చేసాడు? మీ వర్గము స్వస్థత గురించి ఏమి నమ్ముతారో చర్చించండి. తక్కువ స్వస్థతలు, ప్రజలలో తక్కువ విశ్వాసం, స్వస్థత బహుమానం ఉన్న తక్కువ శిష్యులు, మీ ప్రాంతంలో ఎక్కువ అణచివేత, కోరుతున్న ప్రజలు తక్కువ లేదా పునరుజ్జీవనం లేకపోవటం వంటి వాటికి కారణాల గురించి మాట్లాడండి.

**2. నేను కోరుతున్న స్వస్థత నేను అందుకోకపోవటానికి కారణం ఏమిటి?**
విశ్వాసం లేకపోవటం లేదా దేవుడు నీ కోసం వేరే ప్రణాళిక కలిగి ఉండటం మరియు నీ భవిష్యత్తు చూడటం, లేదా నీ ఉద్దేశ్యాలు మంచివి కాకపోవటం. నీ స్వస్థత నీకు అన్నిటికన్నా మంచిది కాకపోవటం కూడా కావచ్చు, లేదా మన జీవితాలలో పాపాలు, లేదా సరి ఐన సమయం కాకపోవచ్చు లేదా నీ జబ్బులో దేవుడి మహిమ కనపడటం కావచ్చు.

**3. ఆ 10 మంది కుష్టువాళ్ళు స్వస్థతకు హక్కు కలిగి ఉన్నారా?**
హక్కు ఇప్పుడు ప్రతిచోటా నిరాటంకంగా ఉంది, చాలామంది తమకు ఋణపడి ఉన్నారని అనుకుంటారు, మరియు ఇది వారిని కృతజ్ఞులుగా ఉండకుండా చేస్తుంది. మనము ఏమి కలిగి ఉండటానికి హక్కు కలిగి ఉన్నాము? గురువుగా మీ లక్ష్యం మీ విద్యార్థులు అసలు దేనికీ హక్కు కలిగి ఉండి లేరు అని తెలుసుకునేలా సహాయం చేయటం. మనము ఉన్న దానికి, కలిగి ఉన్న దానికి కృతజ్ఞులమై ఉండాలి ఎందుకంటే ఈ భూమి మీద మన పని చేయటానికి దేవుడు ఇచ్చినవి ఇవే.

# వ పాఠం 7

**1. క్లోనింగ్ అంటే ఏమిటి? సైన్సు ద్వారా మనం మనిషిని ని సృష్టించ గలమా?**
మీ విద్యార్థుల ని దేవుని సృష్టి గురించి, శూన్యం నుంచి మనిషిని పుట్టించడం గురించి, దేవుని యొక్క సైన్సు వాడుకోవడం ద్వారా మనం ఏమైనా సృష్టించగలమన్న విషయాల గురించి మాట్లాడనీయండి. అలాగే, ఒకే విధమైన డిఎన్ఏ ద్వారా ఎవరినైనా సృష్టించడం వలన వచ్చే సమస్యలు, అలాగే ఎన్ని దేశాలు క్లోనింగ్ కి అనుమతి ఇస్తున్నాయి అన్న వాటి గురించి మాట్లాడండి.

**2. పాత నిబంధన చట్ట పరిధిలో మనం లేనప్పుడు, నేను వారానికి ఒక రోజు విశ్రాంతి ఎందుకు తీసుకోవాలి?**
ఈ ప్రశ్నకి సమాధానం చెప్పే ముందు, మీ శాఖసబ్బత్ ఎప్పుడు, ఎలా జరుపుకొంటుంది అన్న విషయాలు మీ పాస్టర్ తో సరి చూసుకోండి. మీ శాఖ సబ్బత్ నాడు విశ్రాంతి తీసుకోవాలని నిర్బంధించక పోయినా, మన శరీరం విశ్రాంతి లేకుంటే త్వరగా అరిగి పోతుంది. అందు వలన దయతోనైనా మనం వారానికి ఒక రోజు విశ్రాంతి తీసుకోవాలి. మనకేమి కావాలో దేవుడికి తెలుసు.

**3. రీసైక్లింగ్, గ్లోబల్ వార్మింగ్, అంతరించి పోతున్న జంతుజాతుల గురించి క్రైస్తవులు ఎలా వ్యవహరించాలి?ఒక పక్క దేవుడు తన సృష్టి మీద మనకు అధికారం ఇచ్చాచ్చడు కాబట్టి మనం వాటి విషయం లో జాగ్రత్త వహించాలి.**
ఆచరణాత్మకంగా మాట్లాడితే, మనం కాలుష్య కారకాల పట్ల జాగ్రత్తగా ఉండి, జంతు సంరక్షణ చేయ వలసి ఉంటుంది. వాదానికి మరో వైపు మనుష్య జాతి యుద్ధాలు, మానవత్వం పట్ల క్రూరత్వం వంటి కారణాల వలన మరణిస్తూ ఉంటే, ఆ వనరులని జంతు జాతి లోని రకాల రక్షణ కంటే మనుష్యుల రక్షణ కై వాడవలసి ఉంటుంది. ఈ వాదానికి అంతు లేదు. అయితే అధ్యాపకునిగా మీ విద్యార్థులని ఈ విషయం గురించి ఆలోచించేటట్లు చేయడమే మీ లక్ష్యం.

# వ పాఠం 8

**1. స్వస్థత పొందడంలో విశ్వాసం యొక్క పాత్ర ఏమిటి?**
విశ్వాసం అంటే ఒక వస్తువు ని చూడలేకుండానే దానిని నమ్మడం. క్రింది ఉదాహరణలు స్వస్థత పొందటంలో విశ్వాసం యొక్క పాత్ర ని తెలియ చేస్తాయి: ఒక మహిళ ఏసు ని తాకినంత మాత్రాన తాను స్వస్థత పొందుతానని అనుకున్నది. ఏసు ఆమెతో "నీ నమ్మకం నిన్ను స్వస్థత పరిచింది' అని చెప్పినప్పుడు ఆమె స్వస్థత పొందింది. మార్క్ చాప్టర్ 2 లో, ఒక మనిషి తన స్నేహితుల వలన ఇంటి పై భాగం నుంచి పడ వేయబడినప్పుడు, బైబిల్ ప్రకారం, ఏసు అతని విశ్వాసాన్ని గుర్తించి అతనిని కాపాడినట్లు చెప్పబడింది. ల్యూక్ 7 లో, సర్దారుడు ఏసు దూరం నుంచి కూడా స్వస్థత చేకూరుస్తాడని నమ్మినందుకు అత్యుత్తమ విశ్వాసం ఉన్నవానిగా ప్రకటించబడినాడు. మాథ్యూ 15లో, ఒక స్త్రీ ఏసు పట్ల విశ్వాసం ప్రకటించి తద్వారా తనకు కావలసిన స్వస్థత పొందినది. అందుచేత, స్వస్థత పొందేందుకు నమ్మకం చాల ముఖ్యం. ఒక వేళ నీవు ఎదురు చూస్తున్న స్వస్థత పొందలేక పోతే, నమ్మకం లేకపోవడం ఒక కారణం కావచ్చును. చాలాసార్లు మనకు స్వస్థత ఎందుకు రాలేదో మనకే తెలియదు, కానీ, నమ్మకం చాలా ముఖ్యం.

**2. నువ్వు నమ్మకం విషయం లో బడి గ్రేడ్ పొందాలంటే, నీ గ్రేడ్ ఏమి ఉంటుంది?**
వేరు వేరు గ్రేడ్ ల గురించి చర్చించండి; ఉత్తీర్ణత ఏమిటి, తప్పడం ఏమిటి (నీ దేశం యొక్క గ్రేడింగ్ పొందటానికి ఈ పద్ధతి వాడండి. కొందరికి 10 గొప్ప స్కోర్, అలాగే మరి కొందరికి 'ఏ'). విశ్వాసం విషయం లో సాధారణ ఉత్తీర్ణత పొందడం ఎలా ఉంటుంది, 10 లేక 'ఏ' పొందడం ఎలా ఉంటుంది. నీవు విధేయత చూపినప్పటికీ ఎన్నో ఫిర్యాదులు చేసినట్లయితే, నీ ఫిర్యాదుల వలన నీకు 'బీ/8' రావచ్చును.

**3. క్రైస్తవులు కాని వారి నమ్మకాలు ఎలా వుంటాయి?**
విశ్వాసం అంటే తాము చూడలేని దానిని కూడా నమ్మడం, కాబట్టి క్రైస్తవులు కాని వారికి కూడా విశ్వాసం ఉంటుంది. మనం ఒక కుర్చీ మీద కూర్చున్నప్పుడు, అది విరిగి మనల్ని కింద పడవేయడాన్ని మనం విశ్వసిస్తాము. మార్పు పట్ల నమ్మకం ఉండటానికి విశ్వాసం కావాలి, అలాగే ఒక రాజకీయ నాయకుడు ఎన్నికలలో గెలవడానికి ఆశ ఉండాలి. ప్రజలకి నిజం కాని దేవుళ్ళ పట్ల నమ్మకం ఉంటుంది, అలాగే తమని తప్పించే మనుషుల పట్ల కూడా నమ్మకం ఉంటుంది. నమ్మకం ప్రపంచంలో అన్ని చోట్లా ఉన్నది, ప్రతి వారికి నమ్మకం ఏదో ఒక రూపం లో ఉంటుంది.

## వ పాఠం 9

**1. ప్రజలు పరస్పరం నిర్ణయించుకున్నప్పుడు, అంచనాలు వేసుకునేటప్పుడు అదెలా ఉంటుంది?**
కొన్ని సందర్భాలలో నిర్ణయం గుసగుసలాడినట్లు, ముసిముసిగా నవ్వినట్లు, ఒకరి నుంచి దూరంగా వెళ్ళినట్లు లేకుంటే ఎవరితోనైనా మాటలాడటానికి తిరస్కారం చేసినట్లుగా ఉంటుంది. ఉపాధ్యాయునిగా మీ పని ఏమిటంటే, పాల్ క్రైస్తవులని చంపించినప్పటికి, అతని విషయంలో దేవుడు ఎలా ప్రవర్తించినాడు అన్న విషయం గురించి మాట్లాడించడమే.

**2. క్రైస్తవునిగా, మనకు శత్రువులు ఉండరాదు, అయితే నేను ప్రేమించవలసిన నా శత్రువు ఎవరు? క్రైస్తవుడు మరో క్రైస్తవుడు కాని వాని వలెనె, వాదనలకి దిగుతుంటారు.**
కొన్ని సందర్భాలలో క్రైస్తవులు మరీ ఘోరంగా ఉంటారు. మనకి మనం అబద్ధం చెప్పుకోకుండా, మనకి శత్రువులు ఉన్నారని అంగీకరించాలి. వాళ్ళు ఎవరంటే మనం ఎవరితో సరిగా ఉండలేమో, ఎవరైతే మనల్ని బాధ పెట్టారో, మన నుంచి ఏదైనా దొంగిలించారో వాళ్ళే. వారి యెడల మనం ప్రేమ చూపాలి.

**3. దేవుడు నీతో మాట్లాడే ప్రయత్నం చేసినప్పుడు, నీవు వినకుంటే, దేవుడు నీ ధ్యాస తన వైపు మరల్చేందుకు ఏమి చేయాలి?**
కొన్ని సందర్భాలలో ఈ విషయంలో దేవుడు చేసే పనులు ఎలా ఉంటాయంటే, మనకి ఇష్టమైన వారిని దూరం చేస్తాడు, నిన్ను వేరొక నగరం/రాష్ట్రానికి మారుస్తాడు, పరీక్షలో సరైన విజయం ఇవ్వడు, నీ స్నేహితుడు మరొక తరగతి గదిలోకి వెళ్ళేటట్లు చేస్తాడు, లేకుంటే సందులో అరుస్తున్న వారిని పట్టుకోనే మాదిరి చేస్తాడు. దేవుడు నీ ధ్యాస తన వైపు మరల్చుకునేందుకు ఏమైనా చేస్తాడు ఎందుకంటే అతడు మన భౌతికమైన మంచి కన్నా ఆధ్యాత్మికమైన మంచిని కోరుకుంటాడు.

## వ పాఠం 10

**1. మీతో మాట్లాడుతోంది దేవుడా లేక మీరు భోజనంలో తీసుకున్న ఏదైనానా అని ఎలా చెప్తారు?**
అందరు క్రైస్తవులు దేవుడి వద్దనుండి ఎలా వినాలో నేర్చుకోవాలి. మొదట మీరు బైబిల్ లో విన్నది నిర్ధారించుకోండి, మరియు అది దేవుడు చేసిన లేదా గ్రంధాలలో చెప్పిన దేనినైన వ్యతిరేకిస్తుందా అని చూసుకోండి. రెండవది మీ అధికారులతో, తల్లిదండ్రులు, పాస్టర్లు లేదా ఉపాధ్యాయులతో విషయం అమలు చేసి నిర్ధారించండి. మరియు మూడవది, మీ సొంత ఆత్మ లోపల మీకు అనిపిస్తోంది సరైనదా లేదా అని తనిఖీ చేయండి.

**2. దయ్యాలు నిజమైనవా?**
శామ్యూల్ తో మాట్లాడింది దయ్యం కాదు, దేవుడే, కానీ ఈ కథ దయ్యాల గురించి ఆలోచనలని రేపుతుంది. మనం చూడలేని ఆధ్యాత్మిక స్వరూపాలు దైవదూతలు మరియు రాక్షసులు ఇప్పుడు భూమిపై ఉన్నాయని బైబిల్ స్పష్టంగా చెప్పింది. చనిపోయిన మనుషులు ఇల్లు లేదా వేరే ప్రదేశాలలో దయ్యాలలా ఉంటాయని గ్రంధంలో లేదు. అందువలన, దయ్యం ఉంది అని మనుషులు అనుకునేది చాలా వరకు వారి ఊహ లేదా అది రాక్షసి. రాక్షసులను చీవాట్లు పెట్టటానికి మనకు దేవుని వద్దనుండి అధికారం ఉంది, మరియు ప్రతి భయపెడుతున్న ఆలోచనను బందీ చెయ్యాలి. క్రైస్తవులుగా దయ్యాల గురించి భయపడవలసిన అవసరం లేదు. మన మనసుని ఆటలాడటం మానమని చెప్పవచ్చు, లేదా రాక్షసులని తిట్టి వారికి ఆహ్వానం లేని చోట ఆటలాడవద్దని చెప్పవచ్చు.

**3. నేను ఎవరి మాట వినాలి?**
ఎవరిలా అయినా ఉండాలని అనకుంటే లేదా వారు సాధించింది సాధించాలని అనుకుంటే తప్ప ఎవరినీ అనుసరించవద్దు. మీరు సరైనది చెయ్యాలని అనుకుంటున్నారా? బైబిల్ చెప్పిన ప్రకారము మీకు తెలిసిన దానికి సరిపోలితే తప్ప ఎవరి సలహానూ పాటించవద్దు. ఆధ్యాత్మికంగా మీకంటే ముందు ఉన్నవారిని, వారిలా మీరు ఉండాలనుకుంటే వినండి

## వ పాఠం 11

**1. ఏయే విధాలుగా మీ జీవితానికి అన్యాయం జరిగింది? దేవుడు దాన్ని ఎలా పరిష్కరిస్తాడని అనుకుంటున్నారు? మీ విద్యార్థులు పంచుకుంది అంగీకరించండి, ఇక్కడ తప్పు సమాధానాలు ఉండవు.**

ప్రతిఒక్కరూ అన్యాయం కథలు కలిగి ఉంటారు. మీ విద్యార్థులను రెండు వైపులా సంతులనంగా చర్చించనివ్వండి.మాథ్యూ 19:29 ఈ భూమి మీద తనకోసం త్యాగం చేసిన వారికి దేవుడు ఎలా తిరిగి ఇస్తాడో చూపిస్తుంది. మాథ్యూ 20 వేరువేరు పని గంటలకు పనివారు ఒకే వేతనం పొందటం చూపిస్తుంది. సహజంగానే ఈ నీతి కథలో జీవితం న్యాయం కాదు మరియు ఉండబోదు. మీ విద్యార్థులని రెండు వైపులా మాట్లాడనివ్వండి.

**2. నేను నిజంగా గట్టిగా ప్రార్థిస్తే ఏమి జరుగుతుంది?**

దేవుడు వితరణ యంత్రం కాదు. కొన్నిసార్లు అతను 'కాదు' లేదా ఇప్పుడు కాదు అని చెప్తాడు. దేవుడు ఎల్లప్పుడూ మనకు ఉత్తమ మైంది కోరుకుంటాడు, ప్రస్తుతం అది కష్టం అయినా సరే. దేవుడు మనల్ని ప్రార్థించమని కోరుకుంటాడు మరియు కొన్నిసార్లు మనం ప్రార్థిస్తే తన మనసు మార్చుకుంటాడు. కానీ మనము ఎల్లప్పుడూ మనకి కావలసిన సమాధానం పొందలేము.

**3. ఏసు గురించి మీకు ఏమి నిరీక్షణలు ఉన్నాయి?**

చాలా సార్లు, క్రైస్తవులు బాధలు లేని జీవితాన్ని కోరుకుంటారు, ఏసు తమ జీవితాన్ని తేలిక చేస్తాడని, మరియు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటామని అనుకుంటారు. క్షమించండి; క్రైస్తవులకి జీవితం కష్టంగా ఉంటుందని, తేలికగా ఉండదని ఏసు చెప్పాడు. ఇప్పుడు సైతాను ఖాళీగా భూమి మీద తిరుగుతున్నాడు, మనల్ని నాశనం చెయ్యాలని చూస్తున్నాడు. ఏసు నుంచి మనము కష్ట కాలంలో సహాయం చెయ్యాలని మరియు సరైన నిర్ణయాలు తీసుకోవాలని ఆశించాలి, కానీ కష్ట కాలం తీసెయ్యాలని కాదు.

## వ పాఠం 12

**1. అందరూ స్వర్గానికి ఎందుకు వెళ్ళరు?**

బైబిల్ చెప్పిన ప్రకారము అందరూ పాపాలు చేసారు మరియు నరకానికి వెళ్ళే అర్హత కలిగి ఉన్నారు. దేవుడికి మరమనుషులు వాడు మరియు మనల్నిస్వేచ్ఛ ఎంపిక తో తయారు చేసాడు. దేవుడు అందరూ రక్షింపబడాలని కోరుకుంటాడు, కానీ కొందరు తమ సొంత మార్గంలో వెళ్తూ ఏసును లేదా స్వర్గాన్ని అంగీకరించరు.

**2. తిరగటానికి సరిపోయేంత ఎందుకు లేదు? (ఇతరులతో పంచుకోవటం)**

మొదట, "సరిపోయేంత" అనేది కదిలే లక్ష్యము, మరియు ప్రతి సంవత్సరము, ప్రతి దేశంలో మారుతూ ఉంటుంది. రెండవది, పేదరికము ఎప్పుడూ మాతో ఉంటుంది అని ఏసు అన్నారు. మూడోది, ఇవ్వటం మనకు మంచిది.

**3. "తెల్ల అబద్ధం" లేదా చిన్న పాపమును ఏమి ఏర్పరుస్తుంది?**

ఉద్దేశ్యాలు ముఖ్యమైనవి. మీరు ఎవరి భావాలైన రక్షించటానికి అబద్ధం ఆడుతున్నారా లేదా మీకోసం కొంత డబ్బు దాచటానికా? దేవునికి మోసం ఇష్టం లేదు. అబద్ధం ఆడటం కంటే, వారు భూమి అమ్ముకుండా మరియు అందులో కొంత భాగము ఇవ్వకుండా ఉండవలసినది.

# వ పాఠం 13

**1. నేను దేవుడి గురించి ఇతరులకు చెప్పాలా?**

క్రైస్తవులు దేవుని గురించి ఇతరులకు చెప్పటానికి సిద్ధంగా ఉండాలి. I పీటర్ 3:15 చెప్తాడు, " నీలో ఉన్న ఆశకి కారణం అదే అందరికీ ఎల్లప్పుడూ రక్షణ ఇవ్వటానికి సిద్ధంగా ఉండండి." మాథ్యు 28:19-20 ప్రపంచంవ్యాప్తంగా వెళ్లి అతని గురించి చెప్పమని చెప్తాడు. మనము ఒంటరిగా ఇది చెయ్యక్కర్లేదు, దేవుడు సహాయం చేస్తాడు.యాక్ట్స్ 1:8 పవిత్ర ఆత్మ అతని సాక్షిగా ఉండేందుకు శక్తిని ఇస్తుంది. అది తమ ప్రత్యేక బహుమతిగా భావించి కొందరు ఇతరులకి చెప్తారు. (ఎవాంజిలిస్ట్స్ బహుమతి మరియు కాలింగ్ ఎఫె. 4:11.) ధర్మోపదేశ బహుమతి ఇవ్వనప్పుడు విద్యార్థుల్ పాఠశాల మరియు చుట్టుపక్కల ధర్మోపదేశకులుగా బాధ్యత తీసుకోవాలని, అందరికి దేవుని గురించి చెప్పాలని. అయితే, మనం అందరం దేవుని గురించి పంచుకోవటానికి సిద్ధంగా ఉండాలి.

**2. నీ స్నేహితులు నీతో ఏ మార్గాలలో మాట్లాడుతారు? దేవుని వద్దనుండి "ట్వీట్" ఎలా కనిపిస్తుంది?**

స్నేహితులతో మనము ఫేస్బుక్, చాట్, ట్విట్టర్ ట్వీట్లు, సెల్ ఫోన్ కాల్స్, ముఖాముఖి ఇంకా చాలా మార్గాలలో మాట్లాడతాము. నీకై దేవుని సందేశాలు ప్రైవేటా లేక బహిరంగమా? కొన్ని సార్లు దేవుడు "వెళ్ళు", "ఉండు" సహాయం చేయి అని చెప్తాడు. కొన్నిసార్లు ఒకే పదంతో మనల్ని నిర్దేశం చేస్తాడు. అతను పంపిన సందేశం మనకు మొత్తం అర్థం కాకపోయినా దానిని పాటించవచ్చు.

**3. కలలు ఎంత నమ్మదగినవి? ప్రజలు తమ భవిష్యత్తు తెలుసుకోటానికి భవిష్యత్తు చెప్పేవారికి ఎందుకు డబ్బులు ఇస్తారు?**

ప్రతి ఉదయం తమ కలల గురించి మాట్లాడటాన్ని పిల్లలు ఆనందిస్తారు. కొంచెం సమయం పంచుకుంటే, వారికి తమ కలలు అర్థం లేనివనీ, సాధ్యం కానివనీ, గత రాత్రి చూసిన చిత్రం లేదా టివి షో ప్రభావం అని తెలుసుకుంటారు

అప్పుడప్పుడు దేవుడు కలలను ఉపయోగించుకున్నా, అది చాలా అరుదు. కొన్నిసార్లు దేవుడు మనతో కలలో మాట్లాడతాడు, కానీ అవి మనల్ని తప్పు దోవ పట్టించవచ్చు. ఇంకా, భవిష్యత్తు చెప్పేవారిని నమ్మరాదు డ్యూట్ 18:10-12 "ఈ పనులు చేసేవారు అందరూ దేవునికి హేయములు..." దేవుడు భవిష్యత్తు చెప్పే వారి గురించి ప్రజలను హెచ్చరిస్తాడు ఎందుకంటే తమ భవిష్యత్తు కోసం దేవుని నమ్మకపోవచ్చు, కానీ ఏమి జరుగుతుందో ముందే తెలుసుకోవాలనుకుంటారు. తనని ప్రజలు నమ్మాలని దేవుడు కోరుకుంటాడు!




**www.childrenareimportant.com**

info@ChildrenAreImportant.com

WhatsApp: +1 (971) 328-2783


Equip & Grow

పిల్లలే ప్రముఖులు